జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
బుధవారం 17 12 2025
సంపుటి 1 సంచిక 26
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)




### తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదల.
దశ, హైదరాబాద్: ;తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 3వ తేదీ నుంచి
4



### కేంద్ర మంత్రి నిర్మాల సీతారామన్ తో సీఎం భేటీ.
దశ, న్యూఢిల్లీ; కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.
5



### ఏసీబీ వలలో ఓయూ డీ ఈ.
దశ, హైదరాబాద్; ఉస్మానియా యూనివర్సిటీలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో లో ఏసీబీ సోదాలు జరిపింది. లంచం తీసుకుంటూ బిల్డింగ్ డివిజన్ డి ఈ శ్రీనివాస్
4



## యాదగిరిగుట్టలో ఘనంగా ధనుర్మాస వేడుకలు

**దశ, యాదగిరిగుట్ట:** భక్తుల కొంగు బంగారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ధనుర్మాస వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీరంగనాథుని కొలుస్తూ నెల రోజులపాటు నిర్వహించే పాశుర పఠనాలను ఆలయ అర్చకులు, పారాయణీకులు ప్రత్యేకంగా జరిపిస్తారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 4.30 నుంచి 5 గంటల వరకు శ్రీస్వామి వారి ఆలయ ముఖ మండపంపై ఉత్తర భాగంలోని హాల్‌లో గోదాదేవి అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తారు.దీంతోపాటు మార్గళి నివేదన వంటి వేడుకలు జరుగనున్నాయి. ధనుర్మాసాన్ని మిగతా 4వ పేజీలో

# పునర్విభజన రచ్చ..




- 13 వందలకుపైగా అభ్యంతరాలు .
- నేటి వరకు అభ్యంతరాలను స్వీకరణ.
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సమావేశం.
- 18వ తేదీన డివిజన్ల పునర్విభజనకు తుది ఆమోదం : జీహెచ్ఎంసీ .

*జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై అనేక అభ్యంతరాలు వస్తున్నాయి. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సమావేశం అయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి కార్పొరేటర్లు మేయర్‌ను కలిశారు. డివిజన్ల పునర్విభజనపై చర్చించారుజీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్.. కార్పొరేటర్లు అభిప్రాయాన్ని తీసుకోనున్నారు. ఇప్పటిదాకా 13 వందలకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ ఆఫీసుల్లో అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు*

**దశ, హైదరాబాద్:** .డిసెంబర్ 17వతేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. డిసెంబర్ 18వ తేదీన డివిజన్ల పునర్విభజనకు తుది ఆమోదం తెలపాలని జీహెచ్ఎంసీ అనుకుంటోంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సమావేశమయ్యారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా చేయాలని మేయర్‌కు వినతిపత్రం అందించారు. డివిజన్ల పునర్విభజన సరిగా లేదని చాలా మంది విమర్శలు చేస్తున్నారు. ఏ ప్రాంతం డివిజన్‌లో కలుస్తుందనే విషయంపై గందరగోళం నెలకొన్నది. కొత్తగా డివిజన్ల హద్దులు, పేర్లు మార్చడంపై అనేక అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు జీహెచ్ఎంసీలోని డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ.. వినయ్ కుమార్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసరంగా విచారణ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు.డివిజన్ల పునర్విభజనలో తన అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకితీసుకోలేదన్నారు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. డీ లిమిటేషన్ మీద అభ్యంతరం తెలిపేందుకు కమిషనర్‌ను కలిశామన్నారు. కనీసం తమకు సమాచారం లేకుండానే.., ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండానే.. డివిజన్ల పునర్విభజన చేశారని పేర్కొన్నారు. తమ అభ్యంతరాలను మేయర్, కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఇచ్చామన్నారు.డివిజన్ల విభజనపై ఎటువంటి సమస్యలు ఉన్నాయనే అంశాలను గుర్తించామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చెప్పారు. కొన్ని డివిజన్లలో ఎక్కువ ఓట్లు మరికొన్ని డివిజన్లలో తక్కువ ఓట్లు గుర్తించామని వెల్లడించారు. అన్ని విషయాలను మేయర్, కమిషనర్లకు వివరించామన్నారు. హద్దులు తెలియకుండా అధికారులు వాటిని ఖరారు చేశారని చెప్పారు.



## డ్రైనేజీలో బ్యాలెట్ పేపర్లు..

**ఎంపీడీవోతో సహా 12 మందిపై సస్పెన్షన్ వేటు.**

**దశ, నల్గొండ;** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. గ్రామంలోని మురికి డ్రైనేజీ కాల్వలో బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బిక్షపతికి పోలైన బ్యాలెట్ పేపర్ ఓట్లు లభ్యమవడం సంచలనంగా మారింది. ఈ ఘటనతో ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు పెరిగాయి.ఈ ఘటనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమూర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక తప్పిదం ఉందని వారు ఆరోపించారు. ఫిర్యాదులపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విచారణకు ఆదేశించారు. ఇప్పటికే రిటర్నింగ్ ఆఫీసర్ను సస్పెండ్ చేసిన అధికారులు, తాజాగా మరింత కఠిన చర్యలు చేపట్టారు. ఎంపీడీవో జయలక్ష్మి, స్టేజ్-2 అధికారి విజయ్ కుమార్తో పాటు మొత్తం 12 మందిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

### అమర వీరులకు నివాళులర్పించిన
## గవర్నర్, డిప్యూటీ సీఎం.

**దశ, సికింద్రాబాద్:** విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఘనంగా నివాళులు అర్పించారు. త్రివిధ దళాల అధికారులు నివాళులు అర్పించి అమరవీరులకు గౌరవ వందనం చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడడంలో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పేర్కొన్నారు.



సాహసోపేతమైన నిర్ణయాలతో మిగతా 4వ పేజీలో



## 2036 నాటికి పిల్లలు, వృద్ధులు సమానం.

- పురుషుల సగటు ఆయుర్దాయం 2011-2015 కాలంలో సుమారు 67.10 సంవత్సరాలు .
- 2031-2035 నాటికి 71.40 సంవత్సరాలకు పెరుగుతుందని అంచనా.
- 2013-2035 మధ్య తెలంగాణ సంతానోత్పత్తి రేటు 1.5కి తగ్గుతుంది.

**దశ, హైదరాబాద్:** ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, జాతీయ జనాభా కమిషన్ 'జనాభా అంచనా నివేదిక 20112036'లో నమోదు చేసినన ఆయుర్దాయం పెరుగుదల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఆడవారి కంటే మగవాళ్లు తక్కువగా జీవిస్తున్నారు. పురుషుల సగటు ఆయుర్దాయం 20112015 కాలంలో సుమారు 67.10 సంవత్సరాలు ఉండగా, 20312035 నాటికి 71.40 సంవత్సరాలకు పెరుగుతుందని అంచనా. అదే కాలంలో స్త్రీల ఆయుర్దాయం దాదాపు 71.10 సంవత్సరాల నుండి 75.60 సంవత్సరాలకు పెరగడంతో వారు మరింత మెరుగ్గా బతుకుతారని భావిస్తున్నారు. అంటే ఇప్పటిదాకా మగాళ్ల కంటే మహిళలే ఎక్కువగా జీవిస్తున్నారు. భవిష్యత్తులు కూడా ఇది ఇలాగే కొనసాగనుంది. శిశు మరణాల రేటు తగ్గుదలతో మిగతా 4 లో

## హైదరాబాద్ జూకు కంగారూలు, జీబ్రాలు.

*జూలో కంగారూలు ఉండటం ఇది మొదటిసారి.*

**దశ, హైదరాబాద్:** నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను సందర్శించే పిల్లలు, కుటుంబాలు, వన్యప్రాణి ప్రేమికులు త్వరలో మొదటిసారిగా కంగారూలను చూడబోతున్నారు. జంతు మార్పిడి కార్యక్రమంలో భాగంగా ఈ ఆస్ట్రేలియా జాతి జంతువులనుతీసుకురావడానికి హైదరాబాద్ జూ సిద్ధమవుతోంది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో రిలయన్స్ ఫౌండేషన్ మిగతా 4వ పేజీలో






## బీఆర్ఎస్ సమావేశం 21వ తేదీకి వాయిదా

**దశ, హైదరాబాద్:** డిసెంబర్ 19న జరగాల్సిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, బీఆర్ఎస్ ఎల్పీ (శాసనసభాపక్ష) సమావేశాలు వాయిదా పడ్డాయి. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మిగతా 4వ పేజీలో

# దశ
నిజం.. నిర్భయంగా..

02
బుధవారం
17-12-2025
WWW.
DASHANEWS
.COM




## డాక్టర్ ఎ.ఎస్.రావ్ అవార్డ్స్ స్టేట్35 పరీక్షలో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

❖ *విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం*

**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఈ నెల 7న నిర్వహించిన ప్రతిష్టాత్మక డాక్టర్ ఎ.ఎస్.రావ్ స్టేట్ 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనభర్చి రెండో లెవల్ కు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ గుండా హరినారాయణ, ప్రిన్సిపల్ గాలి రమేష్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు బాణాల లోకేష్, ఇరుగంధిల సిరిలు రెండో లెవల్ కు అర్హత సాధించారని తెలిపారు. ప్రతిష్టాత్మక సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో ప్రతి సంవత్సరం తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అర్హత సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రెండో లెవల్ కు అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీగా జి అనంత రాములు



**దశ, నడిగూడెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీగా నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ పెన్షనర్ గుండు అనంత రాములు నియమితులయ్యారు. ఆయన వ్యాయామ ఉపాధ్యాయులుగా సుమారు మూడున్నర దశాబ్దాలు రంగారెడ్డి జిల్లాలో మరియు కేతేపల్లి, నడిగూడెం మునగాల మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్ అయ్యారు. గత దశాబ్ద కాలంగా నడిగూడెం మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖకు నియామకం అయినారు. వీరి నియామకం పట్ల నడిగూడెం మండల యూనిట్ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి ఎల్ బాలాజీ, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం హర్షం వెలిబుచ్చారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లు రాంబాబు, దండా శ్యామ్ సుందర్ రెడ్డి , నడిగూడెం మండల శాఖ కార్యవర్గానికి అనంత రాములు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యాదగిరి క్షేత్రంలో స్వాతి నక్షత్రం పురస్కరించుకొని గిరి ప్రదక్షిణ



**దశ, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహా స్వామి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకొని బుధవారం యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షణ మహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్ర మానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. కొండ కింద ఉన్న వైకుంఠ ద్వారం నుంచి ఈ గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. అనంతరం లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు చెల్లించు కున్నారు.

## స్వామివారికి ప్రత్యేకించి అగ్గిపెట్టెలో ఇమిడి రెండు గ్రాముల బంగారు చీరలు బహుకరణ



**దశ యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట మంగళవారం శ్రీ స్వామివారికి సిరిసిల్ల కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ శ్రీ స్వామివారికి ప్రత్యేకించి అగ్గిపెట్టెలో ఇమిడి రెండు గ్రాముల బంగారు చీరను ఆలయ ప్రధాన అర్చకులు మరియు ఆలయ ఏఈఓ కి అందజేయడమైనది. దీని పొడవు 5:30 మీటర్లు వెడల్పు 48 ఇంచులు .

## సింగరేణి సీఎండీగా కృష్ణ భాస్కర్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులస్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

❖ *మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి*
❖ *ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్*
❖ *వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన*



**దశ ఎల్లారెడ్డిపేట :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు.ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు.ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు.

మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పరిశీలనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, మండల ప్రత్యేక అధికారులు క్రాంతి కుమార్, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ముక్తార్ పాషా, సుజాత, ఎంపీడీఓలు శ్రీ లేఖ, సత్తయ్య, నటరాజ్, ఎంపీఓలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మృతదేహంతో కళాశాల ముందు నిరసన

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** తన తండ్రి మరణానికి కారణమైన ప్రముఖ కళాశాల డైరెక్టర్ చలపతిరావును వెంటనే అరెస్టు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి కుమార్తెతో పాటు బంధువులు మంగళవారం కళాశాల ముందు నిరసనకు దిగారు. రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీకి చెందిన దోమల సంగయ్య(48) సోమవారం ఉదయం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ వద్ద కాలినడకన రోడ్డుపైకి నడుచుకుంటూ వస్తున్నాడు. అదే సమయంలో ఆ ప్రాంతం నుంచి కొత్తగూడెంలోని ప్రియదర్శిని కళాశాలకు చెందిన డైరెక్టర్ చలపతిరావు రోడ్డుపైకి వస్తూ కారుతో ఢీకొట్టాడు. దీంతో ప్రమాదానికి గురైన వ్యక్తి తీవ్ర రక్తస్రావం కావడంతో కళాశాల డైరెక్టర్ తన కారులో వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. అప్పటికి సదరు వ్యక్తి మృతి చెందాడని డాక్టర్ ధ్రువీకరించడంతో ఈ విషయం మృతుడి కుమార్తె బంధువులకు తెలియడంతో కన్నీటి పర్వతమయ్యారు. అయితే తన తండ్రి మృతికి కారణమైన కళాశాల డైరెక్టర్ చలపతిరావును అరెస్టు చేయడంతో పాటు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. కళాశాల ముందు మృతదేహంతో జరిగిన నిరసన కార్యక్రమం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అక్కడికి చేరుకొని పర్యవేక్షణ చేపట్టారు.




## ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

❖ *మూడో విడత ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు*
❖ *శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు*
❖ *జిల్లా ఎస్పీ రోహిత్ రాజు*

**దశ, భద్రాద్రి బ్యూరో:** భద్రాద్రి జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రోహిత్ రాజు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక సెన్సిటివ్ హైపర్ సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా గొడవలు సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఊరేగింపులకు ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలియజేశారు. మూడో విడుతలో మొత్తం 249 పోలింగ్ స్థానాలలోని 1288 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 1288 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 619, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు134, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు168, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 184, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు183 లను గుర్తించినట్లు తెలిపారు.

# చివరి దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

❖ *హోరి పోరులో గెలుపు ఎవరిది?*




**దశ, అడ్డగూడూర్:** ఎన్నికల నగారా చివరి దశకు చేరుకోవడంతో మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార పర్వంలో వేగం పెంచడంతో గ్రామాలన్నీ రాజకీయ కోలాహలంతో నిండిపోయాయి. ఇంటింటి ప్రచారం, రోడ్ షోలు, హామీల వర్షంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. అయితే, ఈసారి సమీకరణాలు గతానికి భిన్నంగా కనిపిస్తున్నాయి. హోరాహోరీగా సాగుతున్న ప్రచారం ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ పార్టీల బలాబలాలను నమ్ముకుని బరిలోకి దిగారు. ఉదయం నుంచే గ్రామాల్లో పర్యటిస్తూ, అభివృద్ధి మంత్రం జపిస్తున్నారు. పార్టీల అగ్ర నాయకత్వాలు సైతం మండలంలో తిష్టవేసి, కేడర్‌ను సమన్వయం చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నాయి. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ప్రచారం యువతను ఆకట్టుకుంటుండగా, పాత తరం ఓటర్ల కోసం అభ్యర్థులు వ్యక్తిగత కలయికలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

**ముచ్చెమటలు పట్టిస్తున్న 'రెబల్' దడ**

మండలంలో కొన్ని గ్రామాల్లో ప్రధాన పార్టీలకు సొంత పార్టీ నేతల నుంచే ముప్పు పొంచి ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. టికెట్ ఆశించి భంగపడ్డ కొందరు నేతలు 'రెబల్' అభ్యర్థులుగా రంగంలోకి దిగడం పార్టీల అధిష్టానాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వీరి వల్ల ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉందని గ్రహించిన ప్రధాన అభ్యర్థులు, వారిని బుజ్జగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అవి ఫలించిన దాఖలాలు కనిపించడం లేదు. ఈ అంతర్గత అసంతృప్తి ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న ఆందోళన పార్టీ శ్రేణుల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

**నిర్ణయాత్మక శక్తిగా స్వతంత్రులు**

ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు కేవలం నామమాత్రపు పోటీకే పరిమితం కాకుండా, గెలుపోటములను శాసించే స్థాయికి చేరుకోవడం గమనార్హం. స్థానికంగా మంచి పట్టున్న కొందరు నేతలు స్వతంత్రులుగా బరిలో ఉండటం వల్ల, ప్రధాన పార్టీల ఓటు బ్యాంకుకు గండిపడే అవకాశం ఉంది. కొన్ని గ్రామాల్లో వీరి ప్రభావం ఎంతగా ఉందంటే, అభ్యర్థుల మెజారిటీని తారుమారు చేసే శక్తి వీరికి ఉందని భావిస్తున్నారు.

**"ఓటరు తీర్పుపై ఉత్కంఠ***

ప్రలోభాలు, హామీలు ఎన్ని ఉన్నా.. ఓటరు ఎటు మొగ్గు చూపుతారన్నది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. అభివృద్ధికి పట్టం కడతారా? లేక సంక్షేమానికి ఓటేస్తారా? అన్నది తేలాల్సి ఉంది. ఏది ఏమైనా, రెబల్స్ దడ, స్వతంత్రుల జోరు మధ్య అడ్డగూడూరు మండల ఎన్నికల ఫలితం ఊహకందని విధంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు



**దశ సూర్యాపేట ప్రతినిధి :** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ పుట్టినరోజు సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ గాదరి కిషోర్ నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రానున్న కాలంలో మాజీ ఎమ్మెల్యే గాదరి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు ఈ జన్మదినం సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ కి తుంగతుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, రమేష్, వెంకన్న, నూతన సర్పంచ్ లు తప్పెట్ల యెల్లయ్య, మాతంగి కర్ణాకర్, మేడుదల రమేష్, చింతకుంట్ల మనోజ్, ఉప సర్పంచులు, మండల నాయకులు, వార్డు సభ్యులు, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

❖ *మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య డిమాండ్.*
❖ *తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.*



**దశ సూర్యాపేట ప్రతినిధి :** తుంగతుర్తి మండల కేంద్రంలో అసంపూర్తిగా నిలిపివేసిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఉన్న సమయంలో తుంగతుర్తి నియోజక వర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రికి 45 కోట్ల రూపాయలతో మంజూరి చేయించి శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఆ తదనంతరం జరిగిన రాజకీయ పరిణామ్మాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం స్థానికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే సామేల్ గెలవడం జరిగింది. గెలిచిన ఎమ్మెల్యే మళ్ళీ భూమి పూజ చేసి పనులు ప్రారంభించి ప్రభత్వం వచ్చి రెండేండ్లు పూర్తి అవుతున్న ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాకుండా పనులు నిలిపి వేసినందున ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ వెంటనే చొరవ తీసుకొని ఆగిన ఆసుపత్రి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, రమేష్, వెంకన్, నూతన సర్పంచ్ లు తప్పేట్ల యెల్లయ్య, మాతంగి కర్ణాకర్, మేడుదల రమేష్, చింతకుంట్ల మనోజ్, మరియు ఉప సర్పంచులు, మండల నాయకులు మట్టిపెల్లి వెంకట్, కదారి దాసు, వీరోజీ నాయక్, రాములు నాయక్, బర్ల సోమన్న, గుడిపాటి వీరయ్య, మల్యాలా రాములు, మల్లెపాక రాములు, Sk జానీ, వార్డు సభ్యులు అన్ని గ్రామాల అధ్యక్షులు. ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..





## సర్పంచ్ కమలాకర్‌కు ఎమ్మెల్యే అభినందనలు

**దశ, మహబూబాబాద్:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన గునిగంటి కమలాకర్ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమలాకర్‌ను ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందించారు. గ్రామ ప్రజల నమ్మకంతో సాధించిన ఈ విజయాన్ని అభివృద్ధి మార్గంలో మలచాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అదే విధంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను కాపాడుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలని కమలాకర్‌కు దిశానిర్దేశం చేశారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన కమలాకర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ భేటీలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారు

❖ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

❖ మునగాల సర్పంచ్ ఎన్నికపై న్యాయపోరాటానికి సిద్ధం

**దశ, మునగాల:** మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక విషయంలో గ్రామ ప్రజలు స్పష్టమైన తీర్పుఇచ్చి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ కి ఓట్లు వేసి గెలిపిస్తే, ప్రజా తీర్పుని గౌరవించకుండా అధికార పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ద్వారా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తో రాయబారాలు నడిపి అక్రమ పద్ధతిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుని తారుమారు చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5 ఓట్లతో గెలిచిందని ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, కోదాడ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడుద్దని ఓదార్చారు,

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఒక సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన ఉన్నత విద్యావంతురాలు వేట నాగలక్ష్మి శివాజీకి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల బరిలో నిలపగా, ప్రజలు నాగలక్ష్మి ని ఆదరించారని, 30 ఏళ్లుగా గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన రాజకీయ నేత కబంధహస్తాల్లో ఉన్న మునగాల గ్రామ విముక్తి కోసం ప్రజలందరూ సామూహికంగా చైతన్యవంతమై పెద్ద సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించినప్పటికీ, అధికార బలంతో స్థానిక కాంగ్రెస్ నాయకత్వం



తమ పార్టీ అభ్యర్థి గెలుపుని డబ్బు సంచులతో అక్రమంగా కొనుగోలు చేసి అనైతిక మార్గంలో సర్పంచిగా ఎన్నికైనట్టు ప్రకటించుకోవడం ప్రజా తీర్పుని అవమానపరచడమేనని అన్నారు, ఉత్తమ్ ఆదేశాల మేరకే అధికార పార్టీకి అనుకూలంగా ఆర్వో పని చేశాడని స్పష్టమైనది అన్నారు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఫలితాల పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ రేకౌంటింగ్ చేయాలని రాతపూర్వకంగా అభ్యర్థించిన కనీసం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పరిగణలోకి

తీసుకోకుండా రీకౌంటింగ్ దరఖాస్తును సైతం తిరస్కరించి దొరసుగా ప్రవర్తిస్తూ దౌర్జన్యంగా పోలీస్ మరియు అధికార యంత్రాంగంతో స్థానిక పార్టీ నాయకత్వాన్ని ఇబ్బందులకు గురిచేసి ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు, అర్ధరాత్రి వేళ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా గెలిచిన వార్డు మెంబర్లను సమావేశపరిచి ఉపసర్పంచ్ ఎంపిక చేసి అనంతరం సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపాటిప్రమీలఎన్నికైనట్లు దృవీకరణ పత్రం ఇవ్వడం వరకు కావాలని అధికార పార్టీ ఆదేశాల మేరకు ఆర్వో పనిచేసినట్లుగా తేటతెలమైందని ఆయన తెలిపారు, మునగాల సర్పంచ్ ఎన్నిక విషయంలో అధికార పార్టీ నాయకత్వం చేస్తున్న ఆగడాలు జరుగుతున్న పరిణామాలను నియోజకవర్గ ప్రజలు నిశ్చింతగా గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు అధికార పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు ,

తక్షణమే జిల్లా కలెక్టర్ మునగాల సర్పంచ్ ఎన్నికకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లను మరల లెక్కించాలని, ఎన్నికల నిర్వహణ ఫలితాల ప్రకటనలో జరిగిన అవినీతి అక్రమాలపై, అధికారుల పాత్రపై వాస్తవాలను ప్రజలకు వివరించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లపాటి ప్రమీల గతంలోని ముగ్గురు పిల్లల విషయంలో వాస్తవాలను దాచిపెట్టి చట్టాన్ని అతిక్రమించి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి 2006 నుండి2019 వరకుఎంపీపీగా జెడ్పిటిసిగా 15 సంవత్సరాలు పదవిని అనుభవించిన విషయంలో ఆమెపై కేసులు నమోదై ఆమెను కోర్టు పోటీకి అనర్హురాలుగా ప్రకటించి, ఆమెపై 2029 వరకు ఎన్నికల్లో పోటీ చేయొద్దని తీర్పు ఇచ్చినప్పటికీ ఆమె కోర్టు తీర్పును అతిక్రమించి ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లోసర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడంపై కూడా తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వేట నాగలక్ష్మి శివాజీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, తొగరు సీతారాములు, ఎల్పి రామయ్య, దొంగరి శ్రీను, గడ్డం లింగయ్య, వసంత్ కుమార్, అమర్ నాథ్, నాగబాబు, జానీ ,సైదా నల్లపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

❖ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** విద్యార్థి దశ నుండే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డును ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పంటల కొనుగోలు విధానం, నాణ్యత పరీక్షలు, తేమ శాతం కొలవడం వంటివి చూసి నేర్చుకోవాలని, రైతులు తమ పంటలను ఎలా అమ్ముకుంటారు, ప్రభుత్వం అందించే సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యండి ఫసియోద్దీన్, ఎస్ ఎల్ ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మార్కెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వార్డు సభ్యునికి ఘన సన్మానం



**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామానికి చెందిన మూల మహిపాల్ రెడ్డి 1వ, వార్డు స్థానానికి బి ఆర్ఎస్ పార్టీ తరుపున ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా పోటీ చేసి విజయం సాధించారు,మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు,అనంతరం మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన ప్రతిఒక్క కార్యకర్త కి, ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో బి ఆర్ఎస్ న్,మాజీ ఎంపీటీసీ చెక్కల మమత శ్రీను,నాయకులు జక్కుల శ్రీశైలం,మెడ విజయ్,ఒంటెల వెంకటేశ్వర్లు,జక్కుల మల్లయ్య,ఆదేపువిటోభ,చెక్కల ఉప్పాలయ్య,కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు దివాళా రాజకీయాలకు నిదర్శనం

❖ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు*కంచర్ల రవి గౌడ్

**దశ రాజన్న సిరిసిల్ల జిల్లా :** రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు వాస్తవ రహితమైనవి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఖతమైందని కాంగ్రెస్ నేతలు చెబుతుండటం హాస్యాస్పదమని పేర్కొన్నారు. మొదటి రెండు విడతల్లో బిఆర్ఎస్ పార్టీ అనేక చోట్ల గౌరవప్రదమైన ఫలితాలు సాధించిందని వివరించారు.

కేటీఆర్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం పరువు కోసం కాదు, పార్టీ శ్రేణులకు ధైర్యం, దిశానిర్దేశం ఇవ్వడానికెనని తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఆత్మీయత అంటే ఏంటో తెలియదని,అధికారం అంటే దౌర్జన్యమని భావించే వాళ్లకు ఆత్మీయ సమావేశాల ఉద్దేశం అర్థం కాదని ఏద్దేవా చేశారు.2009 ఎన్నికల్లో గెలుపు తేడాలపై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. ప్రజల తీర్పు ఎప్పుడూ బిఆర్ఎస్ నాయకత్వానికి అనుకూలంగానే ఉందని స్పష్టం చేశారు.కేటీఆర్ ప్రజల మధ్యే ఉంటూ, సిరిసిల్లను దేశానికే ఆదర్శంగా అభివృద్ధి చేసిన నాయకుడని తెలిపారు. యువరాజు అంటూ వ్యక్తిగత దూషణలకు దిగడం కాంగ్రెస్ దివాళా రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.హత్యా రాజకీయాలపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. చరిత్రలో దాడులు, దౌర్జన్యాలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుంచుకోవాలని అన్నారు. 8 లక్షల కోట్ల అప్పులపై మాట్లాడే ముందు కాంగ్రెస్ తమ హామీలు ఎన్ని అమలు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతు సంక్షేమం అన్నీ బిఆర్ఎస్ హయాంలోనే విస్తృతంగా అమలయ్యాయని తెలిపారు. కాంగ్రెస్



ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రజలకు నిరాశ మిగిల్చిందిని అన్నారు. గ్రామాల్లో సర్పంచులను వేధిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే తప్ప, భయంతో ఏర్పాటు చేసినది కాదని అన్నారు. అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ మానుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీని ఖతం అయ్యిందని చెప్పే ముందు, కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్థ పాలనకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ అహంకారానికి తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు మట్టే శ్రీనివాస్, అరికెలా వినయ్, ఎస్ కె అఫ్రోచ్,కళ్యాడప్ యాశ్వంత్,కట్ట సిద్దార్థ,కుర్ర విష్ణు,సామల శ్రీకర్,గుజ్జిల్లో అభినయ్,బాసాని అనీష్ కుమార్,కాసార్ల మని శర్మ,బినవేణి యశ్వంత్,కోయేటి జాశ్వంత్,కంకణాల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



## గొల్లపల్లిలో ఫెర్టిలైజర్ షాప్ లో ఇంచార్జి కలెక్టర్ తనిఖీ

❖ నిలువలు.. విక్రయాలపై ఆరా

**దశ ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలోని ఫెర్టిలైజర్ షాప్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తోకలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ లో యూరియా నిలువలు, అమ్మకాలు, బిల్లులు ఇతర వివరాలు పరిశీలించారు. ఈ పాస్ యంత్రం ద్వారా విక్రయాల వివరాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. సాగుకు సరిపడా ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.తనిఖీలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, మండల వ్యవసాయ శాఖ అధికారి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 19న వాహనాల వేలం పాట




**దశ, ఆమనగల్లు:** ఈ నెల ఉదయం 10:30 లకు ఆమనగల్లు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్రీనాథ్ చౌహాన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాలలో పట్టుబడిన వాహనాల వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలం పాటలు పాల్గొనాలని ఆయన కోరారు.



## సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో జయ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**దశ, కోదాడ:** సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో కోదాడ జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు అని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మంగళవారం తెలిపారు. ఐఐటి ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణించబడుతున్న డా ఎ ఎస్ రావు అవార్డు కౌన్సిల్ నిర్వహించిన 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో కోదాడకు చెందిన జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రదర్శన చూపుతూ మొత్తం 10 ర్యాంకులు సాధించారు. ఈ పరీక్షలో 9వ తరగతి నుంచి టి వర్షిణి, ఎ. లిఖిత ప్రియ, ఎం తూర్పిక, ఎస్‌కె. మిన్హాజ్, టి నేహా, ఎస్‌కె. అష్రఫ్ అర్హత సాధించగా, 10వ తరగతి నుంచి ఎస్‌కె. అబ్దుల్ ముసావ్విర్, ఎస్.సోమసాకేత్, జి. లలితాదిత్య, పి. వికాస్ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారిని ఈ స్థాయికి తీసుకొచ్చిన అధ్యాపక బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్‌తో పాటు డైరెక్టర్లు జె. పద్మ, బి. జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు. వేణు అభినందించారు. జయ ఒలంపియాడ్ స్కూల్‌లో అమలు చేస్తున్న అత్యుత్తమ శిక్షణా విధానాల ద్వారానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో కూడా ప్రవేశాలు సాధించే స్థాయికి చేరుకునేలా విద్యా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. తమపై నమ్మకం ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

❖ చిన్న గూడూరు గ్రామ సర్పంచ్ బత్తెం రమేష్


**దశ,మహబూబాబాద్:** గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంమని చిన్న గూడూరు గ్రామ సర్పంచ్ బత్తెం రమేష్ అన్నారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిన్న గూడూరు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి సర్పంచ్ గా ఎన్నికైన బత్తెం రమేష్ మంగళవారంరోజున మరిపెడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,డాక్టర్ రామచంద్రనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బత్తెం రమేష్ ను ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందించారు. గ్రామ ప్రజల నమ్మకంతో సాధించిన ఈ విజయాన్ని అభివృద్ధి మార్గంలో మలచాలని ఎమ్మెల్యే సూచించారు. ఎలాంటి ఇబ్బందులు వచ్చినా పార్టీ కార్యకర్తలను అండగా ఉండి ఆదుకోవాలని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అదే విధంగా పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలను కాపాడుకుంటూ



సమన్వయంతో ముందుకు సాగాలని రమేష్ కు దిశానిర్దేశం చేశారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన రమేష్ కంటికి రెప్పలా నన్ను గెలిపించిన ప్రతి ఒక్క కార్యకర్తలు కాపడు కుంటానని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో ఓటుకు మద్యం–మనీ !

**దశ, కొమురం భీం ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లాలో నేడు జరగనున్న మూడో విడత ఎన్నికలు డబ్బు-మద్యం చుట్టూనే తిరుగున్నాయని బహిరంగ వెల్లువెత్తుతున్నాయి. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, రెబ్బెన, తిర్యాని



మండలాల్లో సర్పంచ్ అభ్యర్థులు ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు మందు, మనీతో ప్రలోభాలకు తెరలేపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎన్నికలకు రెండు రోజుల ముందుగానే భారీగా మద్యం కొనుగోలు చేసి నిల్వలు చేసుకున్నారని సమాచారం. ఎన్నికల నేపథ్యంలో ఈ మండలాల్లో మద్యం దుకాణాలు మూసివేయడంతో, సమీపంలోని వాంకిడి, కెరమెరి-గోయగాం వైన్స్‌ల నుంచి పెద్ద ఎత్తున మద్యం తెప్పించినట్లు తెలుస్తోంది. సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులకే కాకుండా వార్డు సభ్యులు కూడా మందు, మనీ పంపిణీలో ఏమాత్రం వెనుకడుగు వేయలేదని అంటున్నారు. ప్రలోభాలకు ఓటర్లు లొంగిపోతారా? లేక ప్రజలకు నిజంగా అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకుంటారా? ప్రజాస్వామ్యానికి పరీక్షగా నిలిచిన ఈ ఎన్నికల తీర్పు నేడు మధ్యాహ్నం వెలువడనుంది.

# బంగారు వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి

**దశ సూర్యాపేట ప్రతినిధి :** బంగారం వ్యాపారం చేసే దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఆల్ మార్క్ రిప్రజంటేటీవ్ భారతీయ ప్రమాణాల బ్యూరో ప్రశాంతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్‌లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) హైద్రాబాద్ శాఖ, సూర్యాపేట బులిటెన్ మర్చంట్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఆల్ మార్క్ బంగారు ఆభరణాల అమ్మకాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కేవలం వ్యాపార అంశాలకే కాకుండా వినియోగదారుల హక్కుల పరిరక్షణ, వ్యాపార పారదర్శకత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆల్‌మార్క్ బంగారం, ఆభరణాల విక్రయాలు తప్పని సరి అయిన ప్రస్తుత తరుణంలో దీనిని కేవలం నిబంధనగా కాకుండా




వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన ఉత్పత్తిని అందించే నైతిక బాధ్యతగా పరిగణించాలని సూచించారు. బీఐఎస్ నిబంధనల ప్రకారం ఆల్‌మార్కింగ్ ఆభరణాల అమ్మకాలకు వినియోగదారులు చెల్లించే ధరకు నాణ్యత ఉన్న బంగారాన్నే పొందుతున్నాడా లేదా అని నిర్ధారించడానికి ఉపయోగపడే ప్రధాన సాధనమన్నారు. దీని ద్వారా కొనుగోలు దారులు మోసపోకుండా ఉంటారని, ఆల్‌మార్క్ అనేది బంగారపు నాణ్యతకు ఒక హామీ పత్రం అన్నారు. ఈ సందర్భంగా తెరపై వ్యాపారస్తులకు నిబంధనల వివరాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఓగూరి వీరయ్య, సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయ్, ప్రధాన కార్యదర్శి సింహాద్రి, కోశాధికారి మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..




## తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదల.

**దశ, హైదరాబాద్:** ;తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 3వ తేదీ నుంచి జనవరి 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. సీబీటీ విధానం ద్వారా ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు ఎక్కువగా ఉండటంతో ప్రతిరోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు.మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్షా కేంద్రాలకు సరైన సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.





## ఎన్నికల్లో ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**దశ, ఇబ్రహీంపట్నం ;**బుధవారం జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని, చిన్న పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మంచాల్ మండలమునకు సంబంధించి మంచాలలోని ధన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణీని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటిరియల్ క్షుణ్ణంగా పరిశీలించి, అన్ని సరిగా ఉన్నాయని నిర్ధారణ చేసుకొని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బయలుదేరాలని సూచించారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, ఎంపిడిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఓయూ డీ ఈ.



**దశ, హైదరాబాద్;** ఉస్మానియా యూనివర్సిటీలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో లో ఏసీబీ సోదాలు జరిపింది. లంచం తీసుకుంటూ బిల్డింగ్ డివిజన్ డి ఈ శ్రీనివాస్ ఏసీబీ కి రెడ్ హ్యాండ్ గా చిక్కాడు. ఓయూ లో సివిల్ కాంటాక్టర్ వద్ద డి ఈ శ్రీనివాస్ 11000 లంచం డీమాండ్ చేసాడు. డి ఈ శ్రీనివాస్ ఇంకా రెండు నెలల్లో రెటైర్ట్ అవనున్నాడు. ఏసీబీ డీస్పీ శ్రీధర్ మాట్లాడుతూ ఓయూ మానేరు హాస్టల్ లో సివిల్ వర్క్స్ చేసిన కాంటాక్టర్, 14 లక్షల బిల్ పాస్ కావాలి అంటే పదకొండు లంచం ఇవ్వాలని డి మాం డ్ చే సా డు . కాం ట్రా క్ట ర్ వారం రోజుల కింద ఫోన్ పే ద్వారా 5000 ఇ చ్చా డు . త రు వా త ఇంకో 6000 కోసం డిమాండ్ చేసాడు డీ ఈ శ్రీనివాస్ . బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు రైడ్స్ చేసి ఆరు వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని అన్నారు



### మహబూబాబాద్ నుండి రైల్వే ప్రాజెక్టు తరలిస్తే

## "ఆమరణ నిరాహార దీక్ష" చేస్తా

- *జిల్లాకు మంజూరైన 'మెగా ఫ్రైట్ మెయిన్ టెనెన్స్ డిపో' ఇక్కడే ఏర్పాటు చేయాలి.*
- *ప్రాజెక్టు తరలిపోతుంటే ప్రస్తుత ఎమ్మెల్యే, ఎంపీలు ఏం చేస్తున్నారు*
- *మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆగ్రహం.*
- *రైల్వే సాధన కమిటీ పోరాటానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు.*

**దశ,మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి మంజూరైన "రైల్వే మెగా ఫ్రైట్ మెయిన్ టెనెన్స్ డిపో వర్క్ షాపు"ను ఇక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోమని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ హెచ్చరించారు.మంగళ వారం రోజున మీడియాతో మాట్లాడుతూ. గిరిజన ప్రాంతం, నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రమైన మహబూబాబాద్‌కు ఈ రైల్వే ప్రాజెక్టు ఎంతో కీలకమని అన్నారు. ఢిల్లీ నుండి చైన్నై, ముంబయి నుండి భువనేశ్వర్, కలకత్తా వంటి ప్రధాన నగరాలను కలిపే ప్రధాన రైల్వే లైన్ కలిగిన మహబూబాబాద్‌లో ఈ వర్క్ షాపు ఏర్పాటు చేయడం ఎంతో అనుకూలమని తెలిపారు.ఈ భారీ ప్రాజెక్టుకు అవసరమైన ప్రభుత్వ భూములు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని కావున తక్షణమే పనులు ప్రారంభించి ఇక్కడే వర్క్ షాపును ఏర్పాటు చేయాలన్నారు ప్రజా ప్రతినిధుల వైఫల్యం ఇంత పెద్ద ప్రాజెక్టును తరలించే కుట్ర జరుగుతుంటే, ప్రస్తుత ఎమ్మెల్యే మరియు ఎంపీలు కనీసం పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్య వైఖరిని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, పిఏసిఎస్ ఛైర్మెన్ నాయిని రంజిత్,బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్,నజీర్ పాల్గొన్నారు

# యాదగిరిగుట్టలో ఘనంగా ధనుర్మాస వేడుకలు

**మొదటి పేజీ తరువాయి**

పురస్కరించుకొని ఆలయ నిత్య కైంకర్యాల సమయాల్లో మార్పులు చేశారు.మంగళవారం నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు వేకువజామున 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి స్వామివారిని మేల్కొలిపి సుప్రభాతం నిర్వహిస్తారు. అనంతరం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు తిరువారాధన, 4.30 నుంచి 5 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం జరిపిస్తారు. 5 నుంచి 6 గంటల వరకు నివేదన, చాత్మర, 6 నుంచి 7 గంటల వరకు నిజాభిషేకం, 7 నుంచి 7.45 గంటల వరకు సహస్రనామార్చన, ఉదయం 7.45 నుంచి స్వామివారి సర్వదర్శనాలు ప్రారంభిస్తారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా జనవరి 14న రాత్రి 7 గంటలకు గోదాదేవి కల్యాణం, 15న ఉదయం 11.30 గంటలకు ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తారు.



**స్వామివారి ఖజానాకు రూ.20,88,907 ఆదాయం.**

రాత్రి వేళలో శ్రీస్వామివారి తిరువారాధన చేపట్టి, స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, శ్రీఆంజనేయ స్వామివారికి సహస్రనామార్చన జరిపారు. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను ద్వివ మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతు నిర్వహించారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి.ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ.20,88,907 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో వెంకట్రావు తెలిపారు.



### అమర వీరులకు నివాళులర్పించిన

## గవర్నర్, డిప్యూటీ సీఎం.

**మొదటి పేజీ తరువాయి**

1971 లో జరిగిన ఇండో పాక్ యుద్ధ రణరంగంలో భారత సైనికులు వీరోచిత పోరాటం మరువలేనిది అని కొనియాడారు. 1971లో ఈస్ట్ పాకిస్తాన్ గా కొనసాగిన బంగ్లాదేశ్ ను పాకిస్తాన్ నుండి విముక్తి కల్పించేందుకు జరిగిన భారత్ పార్క్ యుద్ధంలో భారత సైన్యం జన విజయాన్ని సాధించిన నేపథ్యంలో విజయ దివస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. విజయ్ దివస్ లో ఆనాడు యుద్ధ భూమిలో పాల్గొన్న మాజీ సైనిక అధికారులు సైనిక ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

## 2036 నాటికి పిల్లలు, వృద్ధులు సమానం.



**మొదటి పేజీ తరువాయి**

పాటు, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం సంతానోత్పత్తి రేటు కూడా గణనీయంగా తగ్గుతోంది. 20132035 మధ్య తెలంగాణ సంతానోత్పత్తి రేటు 1.5కి తగ్గుతుంది. పుట్టే పిల్లల సంఖ్య తగ్గడం, ఎక్కువ కాలం జీవించే వ్యక్తులతో జనాభాలో అధిక వయస్సు వర్గాలవారు ఉంటారని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణతో సహా భారత రాష్ట్రాల జనాభా పరిస్థితి మారుతోందని, ప్రజలు
ఎక్కువ కాలం జీవించడమే కాకుండా జనాభాలో వృద్ధాప్యం కూడా పెరుగుతోందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రజారోగ్య విధాన నిపుణులు ఈ నివేదికలోని అంశాల గురించి ప్రస్తావిస్తున్నారు.60 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభా నిష్పత్తి గణనీయంగా పెరుగుతుందని అంచనా. 2036 నాటికి రాష్ట్రంలో పిల్లలు ఉన్నంత మంది వృద్ధులు ఉంటారు. సంతానోత్పత్తి రేటును తగ్గుదల, వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభాను నిర్వహించడంలో కొత్త సవాలును వచ్చే అవకాశాలు ఉన్నాయని నివేదిక చెబుతోంది. జనాభా వృద్ధి రేటు చుసుకుంటే (2011 2015లో 7.1 శాతం), (201620లో 5.4), (202125లో 3.5), (202630లో 1.7), (203135లో 0.3)గా ఉంది. శిశు మరణాల రేటు (20112015లో 39 శాతం), (2016 20లో 35), (202125లో 32), (2026 30లో 29), (203135లో 27 శాతం) ఉంది. మొత్తం సంతానోత్పత్తి రేటు తగ్గింది. (20112015లో 1.68 శాతం), (2016 20లో 1.61), (202125లో 1.54), (2026 30లో 1.51), (203135లో 1.50)గా ఉంటుంది.

## హైదరాబాద్ జూకు కంగారూలు, జీబ్రాలు.

**మొదటి పేజీ తరువాయి**

నడుపుతున్న అంతర్జాతీయ వన్యప్రాణుల రక్షణ, పరిరక్షణ కేంద్రమైన వంతారా నుండి ఒక జత కంగారూలను
తీసుకురానున్నారు. వాటి కోసం ఎన్‌క్లోజర్లు, రాత్రిపూట నివాస గృహాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు జూ అధికారులు తెలిపారు. వంతారా డైరెక్టర్ బ్రిజ్ కిషోర్ గుప్తా నేతృత్వంలోని ఒక బృందం ఇటీవల హైదరాబాద్ జూలోనిసౌకర్యాలు, మౌలిక సదుపాయాలను తనిఖీ చేసింది.'జూలో కంగారూలు ఉండటం ఇది మొదటిసారి. మేం త్వరలో వంతారా నుండి ఒక మగ, ఒక ఆడ కంగారూను తీసుకుంటాం. అవి వచ్చిన తర్వాత, వాటిని ప్రదర్శనకుఉంచే ముందు కొన్ని రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచుతాం.' అని నెహ్రూ జూలాజికల్ పార్క్‌కు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు.ఇప్పుడు వంతారా నుంచి వచ్చే కంగారూలకు బదులుగా హైదరాబాద్ జూ నుంచిఏనుగులలోని ఒకదానిని వంతారాకు పంపనుంది. గతంలో 2020లో జపాన్‌లోని యోకోహామా జూలాజికల్ గార్డెన్స్ నుండి నాలుగు కంగారూలను తీసుకురావాలని హైదరాబాద్ జూ ప్రణాళిక వేసింది. కానీ కొవిడ్19మహమ్మారి కారణంగా ఏర్పడిన అంతరాయాల వల్ల ఆ ఒప్పందాన్ని నిలిపివేశారు.ఇదిలా ఉండగా ప్రస్తుతం జూలో ఒంటరిగా ఉన్న సన్నీ అనే మగ



జిరాఫీకి త్వరలో ఒక ఆడ తోడు రానుంది. సీనియర్ అధికారులుఇటీవల మైసూరు జూను సందర్శించి ఈ మార్పిడిని ఖరారు చేశారు. ఈ నెలాఖరులోగా జిరాఫీ వస్తుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జూలో 2,200 కంటే ఎక్కువ జంతువులు, పక్షులతో పాటు 199 జాతులజీవులు ఉన్నాయి.త్వరలో జీబ్రాలు కూడా ఇక్కడ మరింత సందడిగా చేయనున్నాయి. జూ త్వరలో వంతారా నుండి ఒక జత జీబ్రాలను తీసుకురానుంది. ఇప్పటికే ఆ కేంద్రం నుండి తీసుకువచ్చిన రెండు మగ, ఒక ఆడజీబ్రాలతో కలిపి వీటి సంఖ్య పెరుగుతుంది. 37 ఏళ్ల విరామం తర్వాత హైదరాబాద్ జూకు జీబ్రాలు తిరిగి వచ్చాయి.

## బీఆర్ఎస్ సమావేశం 21వ తేదీకి వాయిదా




**మొదటి పేజీ తరువాయి**

ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీకి పార్టీ కీలక సమావేశాలను వాయిదా వేసినట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. ఈ కారణంగా, కీలక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు కూడా పాల్గొనేందుకు వీలుగా ఈ సమావేశాన్ని కేసీఆర్ వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్షనేత కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 21వ తేదీన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..





## కేంద్రమంత్రి నిర్మాల సీతారామన్‌తో సీఎం భేటీ

**దశ, న్యూఢిల్లీ;** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, నిధుల సేకరణ పై చర్చించారు. రాష్ట్రంలో వంద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (YIIRS) ఏర్పాటుకు సహకరించాలని కోరారు. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. వీటి నిర్మాణం కోసం తీసుకునే రుణాలకు ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కోరారు.





# యాదగిరిగుట్ట భక్తులకు ఉచిత వైద్య శిబిరం.

**దశ యాదగిరిగుట్ట:**
స్వాతి నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్ట ప్రాంగణంలో హైదరాబాద్ కు చెందిన సుప్రజ హాస్పిటల్ సహకారంతో విస్తృత స్థాయిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది.

ఈ వైద్య శిబిరంలో ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, స్థానిక ప్రజలు, దేవస్థానం ఉద్యోగులు, భద్రతా సిబ్బంది కి సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు, వైద్య సలహాలు తదితర సేవలను సుప్రజ హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు మరియు వైద్య సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సేవలను పెద్ద సంఖ్యలో భక్తులు మరియు ప్రజలు వినియోగించుకున్నారు.

భక్తుల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు ఎంతో కీలకమైన సీపీఆర్ పై దేవస్థానం పోలీస్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, ఆలయ సిబ్బందికి ప్రాయోగిక శిక్షణను కూడా ఈ సందర్భంగా అందించడమైనది. ఈ శిక్షణ ద్వారా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.



భక్తులకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో, ఈ నెలలో జరగనున్న వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఇదే విధంగా విస్తృత వైద్య శిబిరం నిర్వహించబడును అని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆ రోజున నిర్వహించబడే వైద్య శిబిరాన్ని భక్తులు, స్థానిక ప్రజలు మరియు ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా వచ్చే భక్తులకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నదంన్నారు



## చౌళ్ల రామారంలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన:

**జిల్లా కలెక్టర్**
**దశ, అడ్డగూడూరు:** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ విడత పోలింగ్ జరగనున్న అడ్డగూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ గారు పర్యటించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఆయన స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు.

పోలింగ్ కేంద్రంలో వసతుల పరిశీలనఎన్నికల విధుల్లో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ల కోసం తాగునీరు, నీడ, విద్యుత్ సౌకర్యం మరియు వికలాంగుల కోసం ర్యాంపుల ఏర్పాటును తనిఖీ చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన సామగ్రి, బ్యాలెట్ బాక్సుల భద్రతపై ఆరా తీశారు.

**ఓటర్లకు విజ్ఞప్తి**
"ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. మూడవ విడత ఎన్నికలు జరిగే ప్రతి గ్రామంలో ఓటర్లు నిర్భయంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి" అని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆదర్శ పోలింగ్ కేంద్రం కాబట్టి, ఓటర్లకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని స్థానిక అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు రిటర్నింగ్ అధికారులు, మండల స్థాయి ఎన్నికల అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### షాహీ ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ లిమిటెడ్ కార్మికుల న్యాయమైన

## డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలి

- **మహిళా కార్మికులు, ట్రేడ్ యూనియన్ సంఘాలు సంయుక్తంగా జాయింట్ లేబర్ కమిషనర్ కు వినతి,చర్చలు**
- **కార్మిక చట్టాల ప్రకారం షాహీ యాజమాన్యం నడుచుకోవాలన్న జాయింట్ కమిషనర్**
- **చర్చల నుండి అర్థాంతరంగా వెళ్లి పోయిన కంపెనీ జీఎం**

**దశ ఓయూ:** నాచారం పారిశ్రామికవాడలోని షాహీ ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ లిమిటెడ్ కార్మికులు గత 9 రోజులుగా నిరవధిక పోరాటం చేస్తున్నారు. ఈ రోజు మహిళా కార్మికులు, ట్రేడ్ యూనియన్ సంఘాలు సంయుక్తంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న కార్మిక సంక్షేమ భవన్ లో జాయింట్ లేబర్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డికు వినతి పత్రం అందజేశారు. లేబర్ కమిషనర్ సమక్షంలో కార్మికులు, యాజమాన్యం చర్చలు జరిగాయి. చర్చల్లో కంపెనీ ఎండీ ద్వారా జీతభత్యాలను పెంపుదలకు సంబంధించి మాట్లాడమని జాయింట్ కమిషనర్ జీఎం మురళికి చెప్పగా, జీఎం అర్థాంతరంగా చెప్పకుండా వెళ్లిపోవడాన్నిజాయింట్ కమిషనర్ తీవ్రంగాం పరిగణించి,నోటీసును పంపిస్తూ మరల రేపు మధ్యాహ్నం 3గంటలకు జాయింట్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నేతలు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, కార్మికులకు నెలకు 16వేల రూపాయలు ఇవ్వాలి. (GO.ను అధిగమించి కొంతమంది కార్మికులకు, సూపర్ వైజర్స్ లకు 30వేలు చెల్లిస్తున్నారు. జీతాల చెల్లింపులో వివక్ష తొలగించాలని, చట్ట ప్రకారం రావలసిన సెలవులు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలని, చట్ట ప్రకారం ప్రతి రోజు TEA, భోజన విరామ సమయాలను అమలు చేయాలని, ఒకరోజు సెలవు పెడితే రూ.800/ లు కటింగ్ చేసే పద్ధతిని ఆపాలని, చట్ట ప్రకారం కంపెనీ లాభాల్లో వాటాగా 20 శాతం బోనస్ చెల్లించాలని, సమ్మె చేసిన కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని.సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, రక్షణ చర్యలు చేపట్టాలని. యూనిఫామ్, షూ ఇవ్వాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో అధికారులను కలిసారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వేతన పెంపు కోసం, మౌలిక వసతుల కోసం చేస్తున్న సమ్మెను యాజమాన్యం గౌరవించాలని వారు డిమాండ్ చేశారు. ఈ చర్చల్లో ఉప్పల్ శాసన సభ్యులు లక్ష్మారెడ్డి, ఏఐటీయూసీ,సీఐటీయూ, ఐఎన్టీయూసీ, ఐఎఫ్టీయూ, టీయూ సీఐ రాష్ట్ర నేతలు వివిఎస్. బోస్, బాల్ రాజ్, చుక్క రాములు, భాస్కర్,విజయ్ కుమార్, కె. ధర్మేంద్ర,గణేష్, శ్రీనివాస్, ప్రదీప్, రవి లతో పాటు 25మంది మహిళ కార్మికుల బృందం పాల్గొన్నారు.





### సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గెలిచిన

## సర్పంచ్ ల అభినందన సభ

**దశ మునగాల:** మండలంలో సిపిఎం పార్టీ కార్యాలయంలోఏర్పాటుచేసినమండలకమిటీ ఆధ్వర్యంలో సర్పంచుల ఉప సర్పంచ్ల వార్డ్ నెంబర్ ల అభినందన సభ చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని ప్రజలు వివిధ గ్రామాలలో సర్పంచులను, ఉప సర్పంచ్లను స్థానిక గ్రామపంచాయితీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం జరిగిందన్నారు. ప్రజలను ఎన్నో ప్రలోభాలకు గురి చేసిన సీపీఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను అక్కున చేర్చుకుని గెలిపించారని మునగాల మండల ప్రజానీకానికి సిపిఎం పార్టీ మండల కమిటీ ప్రక్షాళన విప్లవ జయజయలు అభినందనలు తెలియజేశారు. గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్లు నీతి నిజాయితీగా ప్రజలకు ఉపయోగపడే కార్యచరణను తీసుకొని పనిచేయాలని గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలని అన్నారు. ఈ రోజు గెలిచిన సర్పంచులు చరిత్ర కలిగిన కుటుంబాల నుండి వచ్చిన వారిని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా, జె. విజయలక్ష్మి, మండల కమిటీ సభ్యులు వీరబోయిన వెంకన్న, ఎన్ సైదులు, టి. సతీష్ జె. కొండారెడ్డి, ఎస్. నరసయ్య, ఆర్ లింగయ్యలతోపాటు, కలకోవా సర్పంచ్ మండవ. వెంకటాద్రి, నరసింహలగూడెం సర్పంచ్ కుంచం. ఇందిరా నరసయ్య, నారాయణ గూడెం సర్పంచ్ కాంపాటి వెంకన్న, కొక్కిరేణి సర్పంచ్ దాసరి శ్రీనివాస్, జగన్నాథపురం సర్పంచ్ బొల్లం యమునా లింగరాజు, ఉప సర్పంచ్లు సతీష్, సీతారాములు, మైబు, ఆరె శేఖర్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తుది పోరుకు సర్వం సిద్ధం..!



- **నేడు మూడో విడత పోలింగ్**
- **కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ సామాగ్రి తరలింపు**
- **ఓటింగ్ కు ఏర్పాట్లు పూర్తి**
- **రెండు విడతలుగా జరిగిన ఎన్నికలు విజయవంతం**

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఇప్పటివరకు రెండు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. బుధవారం ఏడు మండలాల్లో జరిగే మూడో విడత ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. తుది విడత జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో మొత్తం 156 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, జూలూరుపాడు గ్రామ పంచాయతీకి సంబంధించిన కోర్టు కేసు పెండింగ్‌లో ఉన్న కారణంగా ఆ గ్రామపంచాయతీకి ఎన్నికల నోటిఫికేషన్ ఇంకా వెలువడ లేదు. ఈ నేపథ్యంలో మొత్తం సర్పంచ్ స్థానాలలో 10 స్థానాలు ఏకగ్రీవంగా ఖరారు అయ్యాయి. మిగిలిన 145 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తుది విడతలో మొత్తం 1,330 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వాటిలో 256 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా నిర్ణయించబడ్డాయి. ఆళ్లపల్లి మండలం అడవి రామవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డు స్థానానికి నామినేషన్ తిరస్కరించబడినందున అభ్యర్థులు లేని కారణంగా మూడవ వార్డు ఇల్లందు మండలం బోయ తండా ఆరో వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 1,071 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.తుది విడతలో 1,75,074 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు. ఇందులో 85,712 మంది పురుషులు, 89,359 మంది మహిళలు, 3 మంది ఇతరులు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 1,258 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రశాంత పారదర్శక నిష్పక్షపాత వాతావరణంలోనిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. కలెక్టర్ ఓటర్లందరినీ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు.